## జీవితం సమాజానికే... మరణం సమాజానికే

- జీవితంతో పాటు దేహం సమాజానికి అంకితం
- జీవనం పేద ప్రజలకు.. మరణం వైద్య పరిశోధనలకు
- ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహాన్ని ఇచ్చిన మొట్టమొదటి సిపిఐ(ఎం) నేతగా
- కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు చరిత్ర సృష్టించారు

3




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 29 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# కేసీఆర్ కారణజన్ముడు

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కితాబు
- ఓరుగల్లు సభతో కాంగ్రెస్, బీజేపీ నేతల్లో కలవరం..
- యావత్ తెలంగాణ ఆయన వైపేనని రుజువు చేసిన రజతోత్సవ సభ
- ఓరుగల్లు తెలంగాణ గొంతుకై గర్జించింది..
- దసరా పండుగ రోజున పాలపిట్టను చూసినట్లు కేసీఆర్ ను చూసి జనం ఆనందం
- ఖమ్మం విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు ప్రశంసలు
- ఎన్ని ఆటంకాలు సృష్టించినా జనం సునామీని ఆపలేక పోయారు.. మాజీ ఎమ్మెల్యే సండ్ర




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రం పాలిట కేసీఆర్ కారణజన్ముడు... దసరా పండుగనాడు పాలపిట్టను చూసినట్టు.. జమ్మికొమ్మను తాకినట్టు బహిరంగ సభా వేదిక మీద గులాబీ నాయకగణమే కాదు.. సభాప్రాంగణంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కేసీఆర్‌ను చూసి పులకించిపోయారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. సోమవారం ఖమ్మం బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తదితరులతో కలిసి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడారు. ఇ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాగర్జనను తలపించిన రజతోత్సవ సభ.. గుండెగుండెలో ప్రతిధ్వనించిన గులాబీనాదం రజతోత్సవ సభలో ఓరుగల్లు తెలంగాణ గొంతుకై గర్జించిందని మిగతా 2లో..

## ఓరుగల్లు గడ్డపై గర్జించిన తెలంగాణ

- బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం పట్ల మాజీ ఎంపీ నామ కృతజ్ఞతలు

4





## ప్రపంచ దేశాలపై ట్రంప్ వాణిజ్య యుద్ధం

- దీటుగా తిప్పి కొట్టిన చైనా కమ్యూనిస్టు దేశం
- పహల్గాం ఉగ్రవాదుల దాడులు అత్యంత హేయమైన చర్య
- నెల రోజులపాటు రైతు సమస్యలపై దృష్టి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

4

## గాలి మాటలు జోరుగా వల్లె వేసిన కేసీఆర్...

- రజతోత్సవ సభ కాదది...
- బీఆర్ఎస్ గెట్ టూ గెదర్
- కాంగ్రెస్ నేతలు రాయల, పువ్వాళ్ళ, కమర్తపు, జావేద్, సౌజన్య ఎద్దేవా

5



## జన విజ్ఞాన వేదిక వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం లోని నిర్మల్ హృదయ పాఠశాల లో జన విజ్ఞాన వేదిక, తెలంగాణ సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ కే మహేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ శిక్షణాశిబిరంలో" దేశమును ప్రేమించుమన్నా .... "గేయాన్ని ప్రముఖ రచయిత, కవి, గాయకులు రౌతు రవి విద్యార్థులకు నేర్పించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి యాక్టివిటీ అయిన "మిరాకిల్ ఎక్స్పోజర్ "ను ఎస్విఆర్ పురుషోత్తమరావు, అలవాల నాగేంద్రం ,పి వి అప్పారావు, వి మోహన్ నిర్వహించారు. దీనిలో గాజు పెంకుల పై నడవడం ,అరచేతిలో హారతి కర్పూరం ,నాలుక పై హారతి కర్పూరం వెలిగించి మింగడం, నాలుకలో త్రిశూలం గుచ్చుకోవడం, అరచేతిలో రంధ్రం మొదలైన అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే "రోజుకో పద్యం" లో భాగంగా ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద తెలుగు పద్యాన్ని నేర్పించారు. అనంతరం "గణితంలో గమ్మత్తులు" గురించి చి నరసింహారావు, శివన్నారాయణ వివరించారు. పాఠశాల యాజమాన్యం వారు హాజరైన వారందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి 11:30 గంటల వరకు జరిగింది . వారం రోజులపాటు ఇదే సమయంలో ప్రతిరోజు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్వీ రెడ్డి ,టి. శివన్నారాయణ ,రాష్ట్ర కమిటీ సభ్యులు డి అరుణశ్రీ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. మోహన్, కె రామారావు జిల్లా బాధ్యులు ఆర్ శ్రీరాములు, ఎన్ ఏసోబు ,పి.రామకృష్ణ ,టి రామకృష్ణ,అకడమిక్ కమిటీ కన్వీనర్ ఈ. వెంకటేశ్వర్లు ,డాన్ బాస్కో, తాత రాఘవయ్య, విజయలక్ష్మి, వీరనారాయణ, నాగేశ్వరరావు,టి పి ఎస్ కే బాధ్యులు విప్లవ కుమార్,వసుంధర, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## 58,52,43 డివిజన్ల లో చెక్కుల పంపిణీ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరం నందు 58, 52 మరియు 43 డివిజన్ల నందు స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు లబ్ధిదారులకు నేడు అనగా ఏప్రిల్ 28 ఉదయం సి ఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్ చార్జ్ లు మరియు జిల్లా నాయకులు శెట్టి రంగారావు మరియు తోటకూర శివయ్య మాట్లాడుతూ స్థానికంగా వుంటున్న లబ్ధిదారులను గుర్తించి వారి ఇబ్బందులను గమనించి స్థానిక మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్ళి వారికి న్యాయం చేయడం జరిగింది. సిఎమ్ రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు తుమ్మల గార్లకు ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియచేయడం జరిగింది. ఈత రాజు, బుచ్చాలు, గొండేటి మమత, మహ్మద్ షమీమ్ సుల్తానా మరియు దోమకొండ నాగేశ్వరరావు లకు స్థానిక నాయకులు శెట్టి రంగారావు మరియు తోటకూరి శివయ్య చేతుల మీదుగా చెక్కుల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడా వీరన్న, నాంపల్లి శంకరయ్య, కాంపాటి వెంకన్న మరియు నాంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కారణజన్ముడు

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. జనపోరు కెరటమై హోరెత్తింది. కేసీఆర్ ప్రసంగంతో యావత్ తెలంగాణ పులకించి పోయిందని కొనియాడారు. ఓరుగల్లు సభతో కాంగ్రెస్, బీజేపీ నేతల్లో కలవరం మొదలైందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని ఈ సభ రుజువు చేసిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు లక్షలాదిగా సభకు తరలిరావడం అందుకు నిదర్శనమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో 2010 డిసెంబర్ 16న ఇదే వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన 'తెలంగాణ మహాగర్జన'ను తలపించేలా ఆదివారం ఎల్కతుర్తి వేదికగా బీఆర్ఎస్ రజతోత్సవ ప్రతిసబునిందింది. మేడారం జాతరలా పోటెత్తిన జన నినాదం..ఓరుగల్లు తెలంగాణ గొంతుకై గర్జించిందని కొనియాడారు. జనపోరు కెరటమై హోరెత్తింది. మండుటెండను సైతం లెక్కచేయక లక్షలాదిగా తరలివచ్చిన జనసంద్రం... ఏనాటికైనా తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్సేనని తేల్చిచెప్పిందని అన్నారు. అశేష జనవాహిని, ఉప్పొంగిన జనసందోహాన్ని చూసిన పార్టీ అధినేత కేసీఆర్ ఉద్విగ్నభరితుల య్యారు. గడచిన 17 నెలలుగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై కేసీఆర్ తన ప్రసంగంతో ఉగ్రరూపం దాల్చారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతమైంది. ఊహించిన దానికంటే అశేషంగా జనవాహిని తరలిరావడం తో గ్రాండ్ సక్సెస్ అయింది. కిక్కిరిసిన సభ ప్రాంగణం రాష్ట్ర ప్రభుత్వంపై రణ సంతకం చేసింది. అధినేత కేసీఆర్ రణనినాదం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీజేపీలపై సింహగర్జన చేశారు. తెలంగాణ ప్రజల పరిరక్షణకు బీఆర్ఎస్ పునరంకితం అవుతుందని పోరాట ప్రతిజ్ఞ చేశారు. అదేసమయంలో ఎట్లున్న తెలంగాణ.. ఎట్లాయిపాయేనని ఆవేదన చెందారు. మరోవైపు రెట్టించిన ఉత్సాహంతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అభయమి చ్చారని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ప్రజలు







ఎవరూ ఆందోళన చెందవద్దని, అన్ని విధాలుగా తెలంగాణను బాగు చేసుకుందామని భరోసా ఇచ్చారు. ఇక నుంచి జనంలోకి వస్తానని తేల్చిచెప్పారు. కేసీఆర్ ప్రసంగిస్తున్నసే పు సీఎం.. సీఎం అని ప్రజలు నినాదాలు చేస్తూనే ఉన్నారు. సోషల్‌మీడియా వారియర్స్‌పై కేసులు పెడతారా? అని కేసీఆర్ నిలదీస్తున్నప్పుడు సభా ప్రాంగణం దద్దరిల్లిపోయిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గుర్తు చేశారు..

**ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజలు ఓరుగల్లు వైపే కదిలారు...:మాజీ ఎమ్మెల్యే సండ్ర**

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ... బీఆర్ఎస్ సభకు వస్తున్న వారిని అనేక విధాలుగా ఆటంకాలు సృష్టించినా ప్రజలు ఓరుగల్లు సభకు తిరిగి వచ్చారని అన్నారు. ఎల్కతుర్తి చుట్టూ దాదాపు 20 కిలోమీటర్ల పరిధి వరకు బీఆర్ఎస్ రజతోత్సవ శోభ సంతరించుకున్నదనీ. వరంగల్, హనుమకొండ, కాజీపేట, స్టేషన్‌ఘన్‌పూర్, నర్సంపేట, జనగామ, వర్ధన్నపేట, పరకాల, హుజూరాబాద్, హుస్నాబాద్ వయా ముల్కనూర్ దాకా ఉన్న చౌరస్తాలన్నీ గులాబీమయం అయ్యాయని సండ్ర తెలిపారు. రజతోత్సవ వేదిక నుండి కేసీఆర్ అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేస్తున్న మోసాన్ని, ద్రోహాన్ని చీల్చిచెండాడటంతోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ పదే పదే కేసీఆర్ ఎక్కడున్నారంటూ చేస్తున్న వ్యాఖ్యలకు దీటుగా సమాధానం చెప్పారని సండ్ర తెలిపారు. బీఆర్ఎస్ మహాసభకు ఊరూరా అన్నదాతలు తరలివచ్చారనీ, ప్రతి పల్లె నుంచి రైతులు ఉత్సాహంగా సభకు వచ్చారనీ, బీఆర్ఎస్ మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడిందని సండ్ర గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలో సాగు బాగైంది. 16 నెలలుగా కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఆగమవుతున్నారు. బీఆర్ఎస్‌తోనే భరోసా ఉంటుందని అన్నదాతలు అధిక సంఖ్యలో వచ్చారని మాజీ ఎమ్మెల్యే సండ్ర తెలిపారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వేలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు**

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వేలాదిగా ఎల్కతుర్తి సభకు తరలివచ్చారు. ముఖ్యంగా సహకరించిన రవాణాశాఖకు, పోలీస్ శాఖకు, వివిధ ప్రభుత్వ శాఖలకు, ఆర్టీసీ వారికి, ఉద్యోగులు, సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు. మీ అందరి సహకారంతోనే సభ ఇంతగా ప్రచారం జరిగింది. మీ సహకారం మరువలేనిదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు తెలిపారు.

# వాడవాడలా మేడే ఉత్సవాలు...

## సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్...

ఖానాపురం హవేలి, కెరటం న్యూస్

మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా అన్ని కార్మికవాడల్లో ఘనంగా నిర్వహించాలని సిపిఐ(ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఐ(ఎం) పార్టీ ఆఫీసులో గొర్రెముచ్చు నాగేశ్వరావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ ఈ పెట్టుబడిదారీ సమాజంలో కార్మికులు పని ఒత్తిడి తట్టుకోలేక, వేతనాలు సరిపోక, తాము చేస్తున్న ఉద్యోగానికి, ఉపాధికి భద్రత లేక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని ఆదుకొని



కార్మిక హక్కులను, చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోగా ఉన్న చట్టాలకు తూట్లు పొడిచి కార్మిక వ్యతిరేక విధానాలను నిస్సిగ్గుగా అమలు చేస్తున్నాయని విమర్శించారు. మరోపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి కార్మికులపై ముప్పేట దాడి చేస్తున్నారని, భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కారల్ మార్క్స్ చెప్పిన విధంగా ప్రపంచకార్మికులారా ఐక్యం కండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదంతో మే డే స్ఫూర్తితో కార్మికులంతా మే ఒకటో తారీఖున కార్మిక జెండాలను ఎగరవేయాలని కోరారు. ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కార్పొరేషన్ డివిజన్లలో కార్మిక జెండాలు రెపరెపలాడే విధంగా కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మండల కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, తిప్పర్తి నరసింహారావు, వంగూరి రమ, దంతాల నరసింహారావు, జట్ల ఆనందరావు, అమరబోయిన అంజని, చారు ప్రసాద్, మంగమ్మ, నాగమణి, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి తదితరులు పాల్గొన్నారు.

# జీవితం సమాజానికే... మరణం సమాజానికే

- జీవితంతో పాటు దేహం సమాజానికి అంకితం
- జీవనం పేద ప్రజలకు.. మరణం వైద్య పరిశోధనలకు
- ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహాన్ని ఇచ్చిన మొట్టమొదటి సిపిఐ(ఎం) నేతగా
- కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు చరిత్ర సృష్టించారు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





జీవితాంతం శ్రమ జీవులు, బుడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఎర్రజెండా ముద్దు బిడ్డ కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు తన మరణాంతరం దేహాన్ని కూడా సమాజానికి అంకితం చేసి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు. కమ్యునిస్టుల జీవితమే కాదు మరణం కూడా సమాజానికి ఉపయోగపడుతుందని సంక్రాంతి మధుసూదన్ రావు నిరూపించారు. ఖమ్మం జిల్లా సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు కొణిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. జీవితం పేద ప్రజలకు, మరణించిన తర్వాత దేహం వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడాలి అనే తన కోరిక మేరకు ఖమ్మం గవర్నమెంట్ వైద్య కళాశాలకు అందజేశారు. ఆదివారం సాయంత్రం సిపిఐ(ఎం) లాలాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంతిమ యాత్ర నిర్వహించారు. బరువెక్కిన హృదయంతో వందల సంఖ్యలో మహిళలు, అభిమానులు లాలాపురం నుంచి పల్లిపాడు వరకు



పాదయాత్రలో పాల్గొన్నారు. పల్లిపాడు నుంచి ఖమ్మం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. పార్టీలకు అతీతంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ప్రాంతాలనుంచి వందల సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు కు అంతిమ వీడ్కోలు పలికారు. సోమవారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజారావు, అటామిక్ హెడ్ చండి ప్రియ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నారగాని రాంప్రసాద్ సమక్షంలో అమరజీవి సంక్రాంతి మధుసూదన్ రావు కుమారుడు సంక్రాంతి రవికుమార్, అల్లుడు నామ వెంకటే శ్వరరావు సిపిఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు, పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు ఆధ్వర్యంలో భౌతికకాయాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అందజేశారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహాన్ని ఇచ్చిన మొట్టమొదటి సిపిఐ(ఎం) నేతగా కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు కుటుంబ సభ్యులను అభినందించా రు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కన్నెగంటి వెంకటయ్య, సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, లాలాపురం మాజీ సర్పంచ్ సంక్రాంతి చంద్రశేఖర్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

నాగపూర్– అమరావతి నేషనల్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వందనం, కొదుమూరు గ్రామ రైతుల తో కలిసి నేషనల్ హైవే అధికారులు, జిల్లా కలెక్టర్ని కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండపర్తి మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు పంట పొలాలకు వెళ్ళేందుకు అండర్ పాస్ లు, సర్వీస్ రోడ్లు ఇవ్వాలని, రోడ్డు నిర్మాణంలో కోల్పోతున్న వ్యవసాయ బావులకు, హార్టికల్చర్ పంటలైన పామాయిల్ సుబాబుల్ దీర్ఘకాలిక పంటలకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎకరానికి నష్టపరిహారం బహిరంగ మార్కెట్ ప్రకారం రూ.25 లక్షల నుంచి రూ.30లక్షలుకు పెంచాలని డిమాండ్ చేశారు.స్పందించిన జిల్లా కలెక్టర్ అండర్ పాస్ లు, సర్వీస్ రోడ్లు పంట నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మిగతా సమస్యలు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, జిల్లా కోశాధికారి దొబ్బల వెంగళరావు, జిల్లా నాయకులు కొల్లి సీతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట్యాల అప్పారావు, రైతులు పెంట్యాల వెంకటేశ్వర్లు, రేగళ్ల వెంకటేశ్వర్లు, మధుసూధన్ రెడ్డి, జనగాం వెంకటేశ్వర్లు, నీరుడు గోవిందరావు, వేముల సతీష్, చిట్టిమోదు లింగయ్య, కంసాని కిరణ్, కూచివపుడి వెంకటేశ్వర్లు, ఆవుల సైదులు, నారపోగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందించాలి

- లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేయాలి
- పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకు అప్పచెప్పున్న వైనం
- అర్హుల జాబితా పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపట్టారు
- సిపిఐ (ఎం ల్) మాస్ లైన్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలపై అందించేందుకు ప్రజాప్రతితులు కంకణం కట్టుకున్నారని,అలాకాకుండా అర్హులం దరికీ ఈ రెండు పథకాలు అందించాలని లబ్ధిదారులను డ్రా ద్వారా మాత్రమే సెలెక్ట్ చేయాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. సోమవారం నాడు ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా




హాజరై మాట్లాడారు ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం మరో దళిత బంధువులారా నిరుద్యోగం నుంచి డబ్బులు వసూలు చేసేందుకు స్థానిక నాయకులు ప్రజాప్రతితులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అసలైన అర్హులను గుర్తించడం కాకుండా ప్రజా ప్రతినిధులు పర్సంటేజ్ ఇచ్చిన వారినే అర్హులుగా ప్రకటిస్తా మని బేరాలు కూడా కుదిరిస్తున్న వైనం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజు యువ వికాస పథకాన్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్హులను తేల్చి అందరికీ ఇవ్వాలని అందరికి ఇవ్వలేని పరిస్థితిలో లబ్ధిదారులు డ్రా ద్వారా మాత్రమే ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఆ జాబితా పారదర్శకంగా ఉండేలా ప్రయత్నాలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ట్రైకార్ తదితర సంఘాల లోన్ సెలెక్ట్ చేసి సంవత్సరాలు గడిచిన గ్రౌండ్ చేయలేదని ఆయన గుర్తు చేశారు. ఈ పథకాన్ని తూతూ మంత్రంగా అమలు చేస్తే పెద్ద ఎత్తున నిరుద్యోగ యువ ఆర్గనైజేషన్ ఉద్యమిస్తామని హెచ్చరించారు ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలో ఎంపికైనవి కాకుండా కార్యకర్తలు అనుంగుల పేర్లే అధికంగా సెలెక్ట్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు ఇవ్వలేదు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇల్లు ఇళ్ల స్థలాల విషయంలో ప్రజలను మోసగిస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు వేసవిలో తాగునీరు ఎద్దులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామాల్లో చెడిపోయిన బోర్లను బాగు చేయించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు ఈ సమావేశానికి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా కార్యదర్శి ఝాన్సీ నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు మంగతాయి కే శ్రీను ఆజాద్ భరత్ వెంకటేష్ సందీప్ రాకేష్ దేవల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి..

### విద్యార్థిని అభినందించిన సీఐ ఇంద్ర సేనారెడ్డి..

**జూలూరుపాడు, కెరటం న్యూస్**



పిల్లల బంగారు భవిష్యత్తే తల్లిదండ్రుల లక్ష్యం. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తుంటారు. రోజురోజుకూ ఆంగ్ల మాధ్యమానికి ఆదరణ పెరుగుతుండటంతో ఆ దిశగా చదివించాలని ఆశపడుతుంటారు. ఇందుకు చక్కటి వేదికగా నిలుస్తోంది జూలూరుపాడులోని సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇక్కడ నిరుపేదల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. అన్ని సదుపాయాలు కలిస్తూ ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు. విద్య తోపాటు అన్నీ సదుపాయాలు ఉన్నాయి. జూలూరుపాడు మండలం కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్ లో బోడ. ప్రజ్ఞ తేజ అనే విద్యార్థి ఏకలవ్య సీటు సాధించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ ఇంద్ర సేనా రెడ్డి బి. ప్రజ్ఞ తేజని మరియు తల్లిదండ్రులైన బి.కృష్ణని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్ లో నవోదయ , గురుకులం, మరియు ఏకలవ్య లో సీట్లు అత్యధిక స్థాయిలో సీట్లు సాధించినందుకు స్కూల్ మేనేజ్మెంట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్.హుస్సేన్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ,జిల్లా స్థాయిలో పేరు గడించినందుకు విద్యార్థి ,విద్యారినిలుకు,మరియు తల్లిదండ్రులకు, ముఖ్యంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మరియు నాగరాజు అభినందనలు తెలియజేశారు.

## నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- 6 పరీక్షా కేంద్రాల్లో 2739 మంది విద్యార్థులకు ఏర్పాట్లు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, అదనపు డిసిపి ప్రసాద రావు తో కలిసి, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంజిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్ఇ ట్రాన్స్కో శ్రీనివాసా చారి, తహశీల్దార్లు రవి కుమార్, రాంప్రసాద్, విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం



నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్ లు అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలం అనాసాగరం, మంగ్రాజుపల్లి, చంద్రాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అనాసాగరం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 86, మంగ్రాజుపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 42 దరఖాస్తులు, చంద్రాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలపై ట్రంప్ వాణిజ్య యుద్ధం

- దీటుగా తిప్పి కొట్టిన చైనా కమ్యూనిస్టు దేశం
- పహల్గాం ఉగ్రవాదుల దాడులు అత్యంత హేయమైన చర్య
- నెల రోజులపాటు రైతు సమస్యలపై దృష్టి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

పహల్గాం ఉగ్రవాదుల దాడులు అత్యంత హేయమైన చర్య అని, సిపిఎం ఈ ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తుందని, సుంకాల పేరుతో ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య యుద్ధం ప్రకటించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండల పరిధిలోనే నాగులవంచలో సిపిఎం మధిర డివిజన్ విస్తృతస్థాయి సమావేశం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు లేని ప్రభావం నుంచి ప్రస్తుతం ప్రపంచం కమ్యూనిస్టుల ప్రభావం కలిగిన స్థానంలోకి వస్తున్నాయన్నారు. మిత్ర, శత్రు దేశాలు అనే తేడా లేకుండా తను ఇష్టానుసారంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధిస్తున్నారని విమర్శించారు. కానీ కమ్యూనిస్టు దేశమైన చైనా ట్రంప్ విధానాలకు దీటుగా సమాధానం చెబుతుందన్నారు. పెట్టుబడిదారీ విధానాలను ఢీకొట్టగలిగే శక్తి కమ్యూనిస్టు దేశాలకు మాత్రమే ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలలో యుద్ధాలు సృష్టించాలనేది ట్రంప్ విధానమని విమర్శించారు. ఈ విధానాలను అనేక దేశాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ట్రంప్ కస్టమ్స్ సుంకాల విధింపు పై మన దేశ ప్రధాని నరేంద్ర మోడీని అమెరికా విలేకరుల ప్రశ్నిస్తే దీటుగా సమాధానం చెప్పకుండా ట్రంప్ తో మాట్లాడతామని చెప్పటం బాధాకరమన్నారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకంగా అమెరికాలో పెద్ద ఎత్తున 29 రాష్ట్రాల నుంచి నిరసన వ్యక్తం అయింది అన్నారు. ప్రపంచంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయని, ఈ పరిణామాలు కమ్యూనిస్టు పార్టీలకు బలం చేకూర్చే విధంగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదులు దాడులలో హిందువులు, ముస్లింలు మృతి చెందారని ఇది అత్యంత హేయమైన చర్యగా సిపిఎం పరిగణిస్తుంది అన్నారు. ఉగ్రవాద, టెర్రరిస్ట్ దాడులను సిపిఎం నిత్యం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. దేశంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఆ చర్యలకు సిపిఎం పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మొట్టమొదట ఉగ్రవాద దాడులను వ్యతిరేకించింది, నిరసన తెలిపింది సిపిఎం మాత్రమే అన్నారు. ఉగ్రవాదుల దాడులను మతానికి ఉపయోగించుకునే విధంగా ఎవరు ప్రయత్నం చేసినా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. బిజెపి దేశం మధ్య విభజన చేయాలని ప్రయత్నాలు చేస్తుందని, ఆ ప్రయత్నాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది, అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమైనవి అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏది చెప్తే దానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల ఊపుతున్నాడని ఎద్దేవా చేశారు. అభివృద్ధి నిరోధక విధానాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మధిర డివిజన్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతులు ఎక్కువగా ఉన్న ప్రాంతం అన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను నష్టపరిచేవిగా ఉన్నాయన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి చట్ట పద్ధతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మధిర డివిజన్ సాగర్ నీటి సమస్య ఎదుర్కొంటుందని, సాగర్ ఆయకట్టు కూడా ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి రైతులను రక్షించుకునేందుకు రైతు పోరుబాట తప్ప మరో మార్గం లేదన్నారు. రైతు ఉద్యమాల నిర్మాణం కోసం జరిగే గ్రామ, మండల, డివిజన్ రైతు సదస్సులను జయప్రదం చేయాలని ఆయన కోరారు. తొలుత సంతాప తీర్మానాన్ని ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు ఐదు మండలాల కార్యదర్శులు రాచపంటి రాము, కిలారు సురేష్, మంద సైదులు, పడకంటి మురళి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య, పయ్యావుల ప్రభావతి, దివ్వెల వీరయ్య, శీలం నరసింహారావు ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు గడ్డపై గర్జించిన తెలంగాణ..

- బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం పట్ల మాజీ ఎంపీ నామ కృతజ్ఞతలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పాతికేళ్ల ప్రస్థానంలో అనేక సవాళ్లను ఎదుర్కొని, ఏకంగా తన ప్రాణాలను పణంగా పెట్టేందుకు కూడా వెనుకాడకుండా... చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ స్ఫూర్తి ఏమిటో ఓరుగల్లు గడ్డపై నిర్వహించిన రజతోత్సవ సభ సజీవ సాక్ష్యంగా నిలిచిందని మాజీ ఎంపీ నామనాగేశ్వరరావు స్పష్టం చేశారు. వరంగల్ ఎల్కతుర్తి లో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజల మద్దతుతో విజయవంతం అయ్యిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివచ్చి పాల్గొనడం బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించిందన్నారు. పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశా నిర్దేశ్యం ఈ సభలో చెప్పిన మాటలు ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పది ఏళ్ల బీఆర్ఎస్ పాలన ద్వారా రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన చరిత్రాత్మక కృషిని ఈ సభ ద్వారా గుర్తు చేసుకోవటం జరిగింది అన్నారు. ఈ సభ విజయానికి కారణమైన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు మరి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సభ విజయవంతం కావడమే కాదు,



భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతి ఒక్కరి అభిలాష స్పష్టమైందని సభ విజయవంతానికి శ్రమించిన బీఆర్ఎస్ నాయకులు, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పని చేసిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువజన విభాగం, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశయాలను నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రజల అభిమానం తో మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగుతామన్నారు.

# ఖమ్మం రైల్వే అభివృద్ధిని పనులు పరిశీలించిన బీజేపీ నేతలు

- ఖమ్మం రైల్వే అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- అమృత్ భారత్ పథకంలో ఖమ్మం రైల్వే అభివృద్ధి వేగం పెరిగింది
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిపై స్థానిక రైల్వే స్టేషన్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే సుమారు 50 శాతం వరకు పనులు పూర్తయ్యాయని తెలిపారు. రూ. 25.41 కోట్ల వ్యయంతో జరుగుతున్న ఈ అభివృద్ధి పనుల్లో ఏసీ వేచియుండే గదులు, మెరుగైన శౌచాలయాలు, 12 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు వంటి ఆధునిక సదుపాయాలు ప్రయాణికుల వినియోగానికి సిద్ధమవుతున్నట్లు వివరించారు. పరిశీలన అనంతరం నిర్వహించిన సమీక్షలో రైల్వే అధికారులు స్టేషన్‌లో జరుగుతున్న ఇతర పనుల విషయాన్ని కూడా జిల్లా అధ్యక్షుడికి వివరించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కొత్త జనరల్ వెయిటింగ్ హాల్, రిటైరింగ్ గదులు, గోడల నిర్మాణాలు, ప్లాట్‌ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాట్లు, సి.ఓ.పి నిర్మాణాలు వంటి పనులు ప్రాధాన్యత పొందుతున్నాయని తెలిపారు. ఖమ్మం రైల్వే స్టేషన్ 19వ శతాబ్దంలో స్థాపితమైనట్లు గుర్తుచేశారు. హైదరాబాద్ – విజయవాడ ప్రధాన రైల్వే మార్గంలో ఉన్న ఈ స్టేషన్ ఉత్తర–దక్షిణ రైలు మార్గాలను కలుపుతున్న కీలక కేంద్రంగా మారిందన్నారు. సింగరేణి కాలరీస్ వంటి సంస్థల బొగ్గు రవాణాతో పాటు వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఈ స్టేషన్ సేవలు అందిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను రూ. 2,737 కోట్ల వ్యయంతో ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలు చేపట్టిందని, ఖమ్మం స్టేషన్ కూడా ఇందులో భాగమై అత్యాధునిక మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దబడుతుందని ఆయన పేర్కొన్నారు. జాతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగమైన ఈ అభివృద్ధి ప్రాజెక్టు ఖమ్మం ప్రాంత ఆర్థిక, వాణిజ్య, పర్యాటక రంగాల వృద్ధికి దోహదపడుతుందన్నారు. “అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రైల్వే ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడమే కాక, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన గొప్ప మార్పు,” అని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోంగూర వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరరావు, అల్లిక అంజయ్య, దోకుపర్తి రవీందర్ ,తోడుపునూరి రవీందర్ , రవి రాథోడ్, రేఖా సత్యనారాయణ ,నెల్లూరు బెనర్జీ ,గడీలనరేష్, అంకతి పాపారావు, మంద సరస్వతి, పిల్లలమర్రి వెంకట్, మాధవ్, మణి, వీరెల్లి రాజేష్, శాసనాల సాయిరాం, కొమ్మ మధు ,దాసు, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యుద్ధం చేసే వారికి ప్రజాదరణ ఉంటుంది

- జర్నలిస్టు నాగేందర్ రెడ్డి సన్మాన సభలో జర్నలిస్టుల అభినందనలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా నిరంతరం అక్షర పోరాటం చేసే జర్నలిస్టులకు ప్రజాదరణ ఉంటుందని సీనియర్ జర్నలిస్టులు పేర్కొన్నారు. జర్నలిస్టు టీవీ సిఈఓ మారెడ్డి నాగేందర్ రెడ్డిని ఉత్తమ జర్నలిస్టు అవార్డు వచ్చిన సందర్భంగా పూర్వ జర్నలిస్టుల మిత్ర బృందం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు ప్రసేన్,మధు, సాంబశివరావు, ఆదినారాయణ, నరసింహారావు, అర్భన్ శ్రీను,విజేత, పుల్లారావు, చలమయ్య, వెంకటేశ్వరరావు, మహేష్, ఖదీర్, శ్రీనివాసరెడ్డి, వేణు, సీతారామ్, లక్ష్మణశర్మ, ప్రసాద్, శ్రీనివాస్, యాకేష్, భూపాల్, నాగరాజు తదితరులు మాట్లాడారు. ఒకప్పుడు జర్నలిస్టు వృత్తి ఎంతో గౌరవప్రదంగా ఉండేదని తెలిపారు. గతంలో ప్రజా సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వాలు తెలుసుకుని పరిష్కరించేవారని పేర్కొన్నారు. మీడియాలో పరిస్థితులు రోజు, రోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విలువలతో కూడిన జర్నలిజానికి సీనియర్లు తోడ్పాటు అందించాలని సూచించారు. మూడు దశాబ్దాల నుంచి వివిధ మీడియా సంస్థలలో తనదైన ముద్ర వేసుకున్న మారెడ్డి నాగేందర్ రెడ్డికి ఉత్తమ అవార్డు ఇవ్వడం హర్షనీయం అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పూర్వ జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన అర్భన్ శ్రీను, విజేతలను సీనియర్లు అభినందించారు.

# గాలి మాటలు జోరుగా వల్లె వేసిన కేసీఆర్...

- రజతోత్సవ సభ కాదది...
- బీఆర్ఎస్ గెట్ టూ గెదర్
- కాంగ్రెస్ నేతలు రాయల, పువ్వాళ్ళ, కమర్తపు, జావేద్, సౌజన్య ఎద్దేవా



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంజీవ్ రెడ్డి భవన్–ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణ పై కాంగ్రెస్ నేతలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర అద్యక్షులు మహ్మద్ జావేద్, కార్పొరేటర్ కమర్తపు మురళీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య లు మాట్లాడుతూ...కేసీఆర్ మాటలలో పస లేదు గాలి మాటలు జోరుగా మాట్లాడుతున్నారు.. ఆడలేక మద్దెల దరువు చందంగా ఉందని, కాంగ్రెస్ పార్టీని గాని కాంగ్రెస్ పార్టీ నాయకులను గానీ విమర్శించే స్థాయి నీది కాదని అన్నారు.మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పజెప్పితే మీ పార్టీ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసకాండగా నిధులు దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మీరు ఈనాడు సభ పెట్టి బొంకులు బొంకుతున్నారని మండి పడ్డారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తే అలాంటి మంచి కార్యక్రమాన్ని హేళన చేసి మాట్లాడతారా.. మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్నారు అంటే నీకు మహిళల పట్ల ఏమాత్రం గౌరవ ఉందో ఈ సభలో అర్థం అవుతుంది. ఈనాడు ఆర్థిక శాఖ గురించి మాట్లాడుతున్న మీరు ఆనాడు ఈ ప్రభుత్వంలో ఆర్థిక శాఖను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పదేళ్ల దొర పాలనను అంతమొందించి ప్రజా ప్రతినిధి ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే నేడు మీరు సభ పెట్టి కల్లబొల్లి మాటలు చెప్తూ నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు అని అన్నారు, అదేవిధంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళు ,,200 యూనిట్లు ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం, రాబోవు రోజుల్లో యువతకు రుణ సౌకర్యం, 60 వేల ఉద్యోగాల భర్తీ, ఈ జిల్లా వాసి విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సంవత్సరం మార్చి 15 నాటికి 18 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినదని రాబోయే 2035 నాటికి పెరిగే డిమాండ్ కు అనుగుణంగా ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వంతో నైని బొగ్గు గనుల ఒప్పందం, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ ఒప్పందం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్ విద్యుత్ ఒప్పందం లాంటి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రైతులకు, అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలిస్తున్న దని, దేశంలో అత్యధిక ధనిక పార్టీ బీజేపీ అని తర్వాత ప్రాంతీయ పార్టీ బి ఆర్ ఎస్ కు అత్యధిక ధనిక పార్టీ అని వారికి ఆ నిధులు ఏ విధంగా వచ్చాయో ప్రజలకు తెలుసని, రజతోత్సవ సభ కార్పొరేట్ కంపెనీ గేట్ టూ గేదర్ పార్టీని తలపిస్తున్నదని అన్నారు, ఈ జిల్లా మాజి మంత్రి, జిల్లా బి ఆర్ ఎస్ అద్యక్షులు, మాజీ శాసన సభ సభ్యులు అనేక ప్రేలాపనలు పలుకుతున్నారని, వారు విమర్శలు మాని ప్రజాస్వామ్య యుతంగా పరిపాలిస్తున్న పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి సలహా సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా, ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,యాస శ్రీశైలం, రజీ భాయ్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఖైజర్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.